RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 261 పేజీలు - 08 ఆదివారం 16 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## నీటి హక్కుల విషయంలో
# రాజీపడేదే లేదు

● పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..రైతుల కండ్లల్లో ఆనందం చూస్తాం ● విద్యాసూచీలో రాష్ట్రాన్ని 18వ స్థానానికి చేర్చాం ● మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ ● టీజీఐపాస్ ద్వారా 1.29 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం ● 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● గోల్కొండ కోటలో జాతీయ జెండావిష్కరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 15:** కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతీ నీటి బొట్టునూ సాధించి తీరుతామన్నారు. తుమ్మడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతుల కండ్లల్లో ఆనందం చూస్తామని వ్యాఖ్యానించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎంకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ముఖ్య మంత్రి... రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తమ 32 నెలల పరిపాలనలోసాధించిన విజయాలు, అమలు చేసిన పథకాలు,

మిగతా2లో...



## దేశ భవిష్యత్ ప్రగతికి
# సరికొత్త దిశానిర్దేశం

● ఆయా రంగాల్లో స్వయంసమృద్ధితో వికసిత భారత్ సాధ్యం ● ఆర్థిక,సామాజిక ఎదుగుదలకు చోదకశక్తి కావడం తథ్యం ● సప్తధార సందేశం ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 15:** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తు ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేసింది. 2047 నాటికి 'వికసిత్ భారత్', స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా, దేశాన్ని నడిపించే ఏడు ప్రాథమిక శక్తులను 'సప్తధార' పేరుతో ఆయన ఆవిష్కరించారు. ఈ ఏడు రంగాలు భారతదేశ రాబోయే ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు చోదక శక్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొదటి ధార మాన్యు ఫ్యాక్చరింగ్. దేశ తదుపరి వృద్ధి దశకు మాన్యుఫ్యాక్చరింగ్ బలమైన పునాదిగా మోడీ అభివర్ణించారు. మిగతా2లో...

## భారత్ ప్రత్యేక గౌరవాన్ని
# సంపాదించుకుంది

- అంతర్జాతీయ వేదికలపై ఇరు దేశాలూ కలిసి పని చేస్తున్నాయి
- అంతర్జాతీయ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కృషి
- అంతర్జాతీయ స్వాతంత్ర్య వేడుకల వేళ రష్యా అధ్యక్షుడి ప్రశంసలు
- అంతర్జాతీయ ద్రౌపదీ ముర్ము, మోడీలకు పుతిన్ శుభాకాంక్షలు




# సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం

**తొలి అక్షరం/సిద్దిపేట, ఆగస్టు 15:** సిద్దిపేట పట్టణంలోని వైశ్య కన్వెన్షన్ భవనంలో మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సిద్దిపేట జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు లాంఛనంగా

మిగతా2లో...



## కేసీఆర్..సాగుపై
# చర్చకు సిద్ధమా?

● అసెంబ్లీలో చర్చిద్దాం రండీ..రేషన్ కార్డు పేదల ఆత్మగౌరవం
● జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకడు : ముఖ్యమంత్రి
● సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం




**తొలి అక్షరం/మెదక్,ఆగస్టు 15:** "తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. ఆ రెండు పార్టీలు ఒకే నాణేనికి బొమ్మ బొరుసులాంటివి. గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్.. తన ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి సాగు చేశాడు. తాము రైతులకు మేలు చేస్తుంటే ఫామ్‌హౌస్‌లో పడుకుని మాపై విమర్శలు చేస్తున్నాడు. సంగారెడ్డి గడ్డ నుంచి సవాల్ చేస్తున్నా.. రైతులకు తాము చేసిన మేలేంటో... మీరు చేసిన అన్యాయం ఏంటో చర్చించేందుకు అసెంబ్లీకి రండీ" అని ముఖ్యమంత్రి మిగతా2లో...

## కళ్యాణలక్ష్మి రద్దుకు
# కాంగ్రెస్ కుట్ర

- ప్రభుత్వ అవినీతిని బట్టబయలు చేస్తున్న సొంత పార్టీ ఎమ్మెల్యేలు
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 15 :** రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రతిపక్షాలు మాత్రమే చెప్పడం లేదనీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన సొంత పార్టీ ఎమ్మెల్యేలే బహిరంగంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చెప్పారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధే ప్రభుత్వ పెద్దలపై అవినీతిని బట్టబయలు చేసే పరిస్థితి వచ్చిందంటే మిగతా2లో...





# నిరుద్యోగులకు తీపి కబురు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 15:** రాష్ట్రంలో నిరుద్యోగులకు శుభవార్త. వచ్చే వారం నుంచే వరుసగా కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సన్నాహాలు చేస్తోంది. కమిషన్ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య మిగతా2లో...

## చరిత్ర తెలుసుకుంటేనే ...
# భవిష్యత్ నిర్మాణం

- టీఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 15 :** చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన

మిగతా2లో...

## ప్రజల అవసరాలు గుర్తించి
# సంక్షేమ పాలన

అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటి సిఎం భట్టి



**తొలి అక్షరం/ఖమ్మం,ఆగస్టు 15 :** తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను మిగతా2లో...

# నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదు

(మొదటి పేజీ తరువాయి)

వాటి ఫలితాలను ఆయన సోదాహరణంగా ఏకరువు పెట్టారు. 2025-26లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,932 (దేశ తలసరి ఆదాయం కంటే 91 శాతం అధికం)గా ఉండటాన్ని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలమని ఆయన అభివర్ణించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు 1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. వరి సాగు, విస్తీర్ణంలో దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందంటూ హర్షం వ్యక్తం చేశారు. గత యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు చెప్పారు. **విద్యాసూచీలో 18వ స్థానం** విద్యారంగంలో తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు స్పష్టమైన ఫలితాలనిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో వందకుపైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణమే లక్ష్యమని చెప్పారు. వీటిలో ఇప్పటికే 105 స్కూళ్లను మంజూరు చేశామనీ, 84 బదులకు అనుమతులిచ్చామని వివరించారు. ప్రతీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించామనీ, డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 212 శాతం పెంచామని గుర్తు చేశారు. దాదాపు 22 లక్షల మంది పిల్లలకు అల్పాహారం, పాలు, పోషకాహారం అందిస్తున్నట్టు తెలిపారు. జూనియర్ కాలేజీల్లో సైతం మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నట్టు వివరించారు. 11 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయిబర్స్మెంట్‌ను వారి ఖాతాల్లోనే నేరుగా జమ చేసే విధానాన్ని అమల్లోకి తెచ్చామని చెప్పారు. **ఆ మాణిక్యాల కోసం సీఎం కప్** గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే క్రీడా విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీతోపాటు గచ్చిబౌలిలో స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ను ఏర్పాటు చేశామని అన్నారు. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ ను నిర్వహించినట్టు వివరించారు. త్వరలో తెలంగాణ వేదికగా 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -2026'ను నిర్వహించబోతున్నట్టు సీఎం ప్రకటించారు. యువతకు విద్యతో పాటు నైపుణ్య కోర్సుల్లో శిక్షణను అందిస్తూ ఉద్యోగవకాశాలను పెంచామని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే 72 వేల ఉద్యోగాలను భర్తీ చేశామనీ, టీజీపీఎస్సీ ద్వారా 456, పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా 7,435 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని తెలిపారు. నోటిఫికేషన్లు ఇచ్చే బాధ్యత తమదనీ, చదువుకుని ఉద్యోగాలు దక్కించుకోవాల్సిన బాధ్యత యువతదని సూచించారు. ఇతర వ్యాపకాల వైపు మళ్లకుండా పరీక్షలకు సిద్ధపడాలని విద్యార్థులను కోరారు. **వెల్లువలా పెట్టుబడులు... ?** టీజీఐపాస్ ద్వారా ఇప్పటికే రూ.1.29 లక్షల పెట్టుబడులు సాధించామనీ, వీటితో 78 వేలకు పైగా ఉద్యోగవకాశాలు రాబోతున్నాయని సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరినట్టు చెప్పారు. 2025-26లో ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయనీ, ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు 12.14 లక్షలకు పెరిగాయని తెలిపారు. హైదరాబాద్ లో ఇప్పటికే 355కు పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు ఉన్నాయనీ, 2026లో కొత్తగా 40 సెంటర్లు వచ్చాయని తెలిపారు. దీంతో రాష్ట్రం పెట్టుబడులకు చిరునామాగా మారుతున్నదని సీఎం హర్షం వ్యక్తం చేశారు. **2034 నాటికి కోటి మంది మహిళలు కోటీశ్వరులు** 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ దిశగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాలు, ఆర్థిక సాయాల కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలను అందించామన్నారు. వడ్డీ లేని రుణాల కింద రూ.1,900 కోట్ల రాయితీని విడుదల చేసినట్టు తెలిపారు. మహిళలను పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా మార్చామన్నారు. **సామాజిక భద్రతకు పెద్దపీట** తమ ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. రెండో దశలో 2.50 లక్షల కొత్త ఇండ్ల మంజూరుతోపాటు క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన వారికి కొత్తగా ఫించన్లకు మంజూరు హామీనిచ్చారు. ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లును ఆమోదించామని, మొత్తం వ్యయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి 12.4 శాతం కేటాయించామని తెలిపారు.

# కళ్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో పాలన ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైకోర్టు తీర్పు మాటున కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణను ఏఐసీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఏటీఎంగా మార్చిందని ఆరోపించారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోడీ సైతం రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. అవినీతిపై మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో లేదా రాజకీయ వేదికలపై అవినీతి ఆరోపణలు చేయడం వల్ల ప్రజలకు ప్రయోజనం లేదన్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే కేంద్ర దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై గతంలో ఈడీ దాడులు నిర్వహించిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నారో, విచారణ ఎక్కడికి చేరిందో ప్రజలకు స్పష్టత లేదన్నారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుంచి రూ.ఐదు లక్షలు లేదా రూ.ఆరు లక్షల సాయం పొందాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం వందలాది నిబంధనలు, షరతులు విధిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచే వస్తున్నాయని అన్నారు. సామాన్యుడి అవసరాలను పట్టించుకోకుండా, అధికారంలో ఉన్నవారి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రజా పాలన కాదన్నారు. **కుటుంబం కోసమే పనిచేస్తున్న రేవంత్‌రెడ్డి** రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపదేపదే చెప్తున్నారనీ, ఆయన పనిచేస్తున్నది రాష్ట్రం కోసం కాదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుడికి భూములు, కాంట్రాక్టులు, నిధులు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారని ఆరోపించారు. ఎనుముల తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులకుభూములు ఎలా సమకూర్చాలి, వారికి ఎలా సంపద దోచిపెట్టాలి, కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులకు ఎలా ప్రయోజనాలు కల్పించాలి అన్నదానిపైనే సీఎం దృష్టి ఉందన్నారు. ఎవరి ప్రయోజనాలు కాపాడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో అవినీతి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, యువత హక్కులు వంటి అన్ని అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను సమీక్షించుకోవాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, గతంలో అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించాలనీ, అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాజకీయ, కుటుంబ ప్రయోజనాలకు పాలనను పరిమితం చేస్తే ప్రజలు తగిన సమయంలో సమాధానం చెప్తారని కేటీఆర్ హెచ్చరించారు. **ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే హైకోర్టు తీర్పు** కళ్యాణ లక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కల్యాణలక్ష్మి అంశంలో హైకోర్టు తీర్పు వెలువడిందని అన్నారు. లక్షలాది మంది ఆడబిడ్డల జీవితాలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన ఆ పథకంపై స్పందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం లేకుండా పోయిందా?అని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అదనంగా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న కల్యాణలక్ష్మి పథకాన్నే నిర్వీర్యం చేసే పరిస్థితికి తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. **సంక్షేమ పథకాలకు మంగళం** బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా రద్దు చేస్తోందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కిట్‌ను రద్దు చేశారనీ, కల్యాణలక్ష్మిని నిర్వీర్యం చేస్తున్నారని, షాదీ ముబారక్‌ను పక్కన పెట్టారని, రైతు బీమాను కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను రద్దు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధాన కార్యక్రమంగా మారిందన్నారు. నల్సార్ విద్యార్థుల ఆత్మగౌరవ పోరాటానికి కేటీఆర్ మద్దతు ప్రకటించారు.

ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నించే హక్కును, ఆత్మగౌరవం కోసం నిలబడే హక్కును ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నిస్తే వారిని అణచివేయడం కాకుండా, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలో ఉన్నవారి బాధ్యత అని అన్నారు.

# దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

కేవలం చిన్న విడిభాగాల తయారీకే పరిమితం కాకుండా సంపూర్ణ ఉత్పత్తుల తయారీపై భారత్ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్‌ను ఒక కీలక భాగస్వామిగా నిలబెట్టేందుకు ధర, నాణ్యత, విస్తృత స్థాయి ఉత్పత్తి అనే మూడు అంశాలపై తయారీదారులు దృష్టి పెట్టాలని సూచించారు. మన ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, ఖచ్చితత్వంతో కూడిన నాణ్యత ఐడెంటిటీగా మారాలని చెప్పారు. సప్తధారలో రెండవది వ్యవసాయం, ఆహార భద్రత. దేశ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయ రంగ ప్రాధాన్యతను నొక్కి చెప్పిన ప్రధాని, ఆర్థిక వృద్ధిలో ఆహార ఉత్పత్తి, వ్యవసాయం ఎప్పటికీ కేంద్రబిందువులుగా ఉంటాయని స్పష్టం చేశారు. సుదీర్ఘకాల ఆహార భద్రతను నిర్ధారించడానికి వ్యవసాయరంగాన్ని బలోపేతంచేసి, ఉత్పాద కతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు మూడవ ధారగా అభివర్ణించారు. ప్రపంచం డేటాసెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త సాంకేతికతల యుగంలోకి అడుగు పెడుతోందని, ఈ రంగాల్లో భారత్ గ్లోబల్ హబ్‌గా మారాలని పిలుపునిచ్చారు. యుపిఐ విజయం ద్వారా భారత్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఇప్పటికే ప్రపంచానికి నిరూపించిందని, ఇప్పుడు మరింత పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని చెప్పారు. అలాగే నెక్స్ట్-జెన్ టెలికమ్యూనికేషన్‌ను వేగవంతం చేస్తూ, స్వదేశీ 6జ సాంకేతికతను దేశంలోని మూలమూలకూ తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నాల్గవ ధారగా మౌలిక వసతులు, 'గతి శక్తి' ద్వారా అనుసంధానాన్ని పెంచడంపై మాట్లాడారు. వ్యాపారాన్ని విస్తరించడానికి, ల్యాజిస్టిక్స్ మెరుగు పరచడానికి, వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల అభివృద్ధి అత్యంత కీలకమని, వాటికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన కనెక్టివిటీ సరికొత్త ఆర్థిక అవకాశాలను తెరుస్తుందన్నారు.ఐదవ ధారగా 'రక్షా శక్తి' నిలిచింది. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సైనిక సాంకేతికతలపై ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశద్రోహ భద్రతను గట్టిగా ఉంచడానికి ఆత్మనిర్భర్ రక్షణ రంగం ఎంతో అత్యవసరమని తెలిపారు. ఆరవ ధారగా హరిత ఇంధనాన్ని (గ్రీన్ ఎనర్జీ) ప్రధాని గుర్తించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడుతూనే భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి క్లీన్ ఎనర్జీ సాంకేతికతల్లో ఆవిష్కరణలు చాలా ముఖ్యం అని చెప్పారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని విస్తరించడానికి, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు వేగంగా అడుగులు వేయడానికి కృషి చేయాలన్నారు. చివరగా ఏడవ ధారగా భారతదేశం 'సాఫ్ట్ పవర్' ను ప్రధాని ఆవిష్కరించారు. భారత్ సాంస్కృతిక ప్రభావం సరిహద్దులు దాటి విస్తరించిందని చెబుతూ.. యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, క్రియేటివ్ రంగాలు భారత సాఫ్ట్ పవర్‌కు ప్రధాన స్తంభాలని వెల్లడించారు. భారతదేశ పర్యాటక రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. జాతీయ పార్కులు, సాంస్కృతిక విశేషాలు, వినోద పరిశ్రమ, వేగంగా విస్తరిస్తున్న 'కాన్సర్ట్ ఎకానమీ' పర్యాటకాన్ని బలోపేతం చేయడానికి, భారత్ గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి అద్భుతమైన వేదికలని మోడీ స్పష్టం చేశారు. ఈ సప్తధార సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, 2047 నాటికి దేశాన్ని సంపూర్ణ స్వయంసమృద్ధి కలిగిన వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# భారత్ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, 15:**భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్, రష్యా దేశాల మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు.భారత అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టంచేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆంద్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# చరిత్ర తెలుసుకుంటేనే ...భవిష్యత్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. అడవుల్లో ఉండే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారన్నారు. బ్రిటీష్ పరిపాలన పోయినప్పటికీ వాళ్ల ఆలోచనా విధానాన్నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని కవిత విమర్శించారు. ఇంగ్లీష్ మాట్లాడిన వాళ్లే గొప్ప అన్నట్లుగా చూస్తున్నారని.. తెలుగు భాష మాట్లాడితే తక్కువ చేసి చూస్తున్నారని మండిపడ్డారు. 'తెల్ల తోలు గొప్ప, నల్ల తోలు కాదన్నట్లుగా ప్రచారం చేసి మనలో మనల్ని శత్రువులను చేశారు' అని అన్నారు. ఆనాటి బ్రిటీష్ వాళ్ల పరిపాలన, ఆలోచనా విధానాన్ని వీడాలని కవిత పేర్కొన్నారు.

# కేసీఆర్..సాగుపై చర్చకు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)

ఎనుముల రేవంత్‌రెడ్డి చాలెంజ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించిన సభలో లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, పేదల సంక్షేమం కోసం గతంలో వారు ఏం చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు వాస్తవాలను చూడాలని హితవు పలికారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా రూ.12 వేల చొప్పున రూ.36 వేల కోట్లను70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

# సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారని, మనం సిద్దిపేట లో లాంఛనంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించుకుంటున్నామని అన్నారు. గతంలో కొత్తగా పెళ్లి అయిన రేషన్ కార్డులు వచ్చేవి కావని, ప్రజా పాలన ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్తగా 16 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ.. 365 రోజులు కొనసాగుతుందని రేషన్ కార్డులతో పాటు ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గత 10 సంవత్సరాలుగా తమకు రేషన్ కార్డు రాలేదని గత ఏడాది ప్రజా ప్రభుత్వం రాగానే తమకు రేషన్ కార్డు వచ్చిందని,రేషన్ కార్డు రాగానే ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పొందుతున్నామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి ,అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , పద్మశాలి ఫెడరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ ,లైబ్రరీ చైర్మన్ ధరిపల్లి చంద్రం , ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ , మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,వివిధ గ్రామాల సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు తీపి కబురు

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టిజిపిఎస్సి ఛైర్మన్ బుర్రా వెంకటేశం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్ర సంగించారు. వచ్చే వారం నుంచి వరుస నోటిఫికేషన్లు జారీ చేసేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు వెల్లడించారు. ఉద్యోగార్థుల భవిష్యత్తును దృ ష్టిలో ఉంచుకుని నియామక ప్రక్రియలోని ప్రతి ద శలోనూ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఛైర్మన్ సూచించా రు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్ వంటి ఆధునిక డిజిటల్ సాంకేతికతలను పరీక్షలు, ఫలితాల ప్రక్రియలో వినియోగించనున్నట్లు వెల్ల డించారు. నిరుద్యోగ యువత నమ్మకాన్ని నిలబెడుతూ ఉద్యోగాల భర్తీ చేపడతామని స్పష్టం చేశారు. కమిషన్ సభ్యులు డాక్టర్ అమీర్‌ఉల్లాఖాన్, రజనీ కుమారి, సి.చంద్రకాంత్ రెడ్డి, ప్రొ ఎల్.బి. లక్ష్మీకాంత్ రాథోడ్, కార్యదర్శి ఎం.హరితలతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు. ఢ్రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం.పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని భట్టి తెలిపారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న డాక్టర్ రామ నర్సయ్య



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు15:** గత సంవత్సరం పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు మాజీ అధ్యక్షులు డాక్టర్ రామ నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా డాక్టర్ రామ నర్సయ్యకు ఉత్తమ అవార్డు లభించింది. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా ఎస్పీ శబరీష్ ల చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. గత సంవత్సరం పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న డాక్టర్ రామ నర్సయ్యను లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి: మడిపల్లి సర్పంచ్ నలుగురి రామలింగం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు15:** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మడిపల్లి సర్పంచ్ నలుగురి రామలింగం అన్నారు. శనివారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని మడిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన చిల్ల వెంకటేష్, తూర్పాటి కనకయ్య, కిన్నెర సంతోష్,పత్తి పవన్, తూర్పాటి సతీష్ లు రూ.25 వేల విలువగల షూస్, సాక్షులు, టీ షర్టు అందజేశారు. గ్రామ 7వ వార్డు సభ్యుడు బండారి రామ్మూర్తి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామలింగం మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించి వస్తువులను అందించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొండం మధుషా, గ్రామ కార్యదర్శి హేమలత, పాఠశాల హెచ్ఎం సురేందర్, ఉపాధ్యాయులు మంజుల, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు వెలకట్టలేని



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 15:** స్వాతంత్ర్యం సాధించడంలో ఎందరో మహనీయుల త్యాగాలు వెలకట్టలేని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ లతో కలిసి రవీంద్ర చారి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడంలో అనేకమంది మహనీయులు చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. మహనీయుల ఆశయసాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, మదూరు సర్పంచ్ బంగారు రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల కుమార్,గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, చిత్తలూరి శ్రీనివాస్, జక్కా మహబూబ్ రెడ్డి, చెవిటి సుధాకర్, జటోత్ రవి నాయక్, జక్కుల రాంరెడ్డి, ముద్దం మహబూబ్ రెడ్డి, దొంగరి రేవతి శంకర్, వెంకట్ రెడ్డి, నల్లపు రాజు రాజేష్ యాదవ్, పింగిలి ఉష, బిజ్జాల అనిల్,మహేష్ యాదవ్, వల్లపు యాకయ్య, మహేశ్వరి,పంజా కల్పన,అనిత, యశోద,భవాని, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తా..: పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 15:** బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య తల్లి పెదగాలి సోమక్క, యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్ను తండ్రి వెంకటనారాయణ యాదవ్ ల దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బాధిత కాంగ్రెస్ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తరపున అందే సంక్షేమ పథకాలు సకాలంలో అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూర్ రవీంద్ర చారి, తొర్రూరు వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, గంజి విజయపాల్ రెడ్డి, చాపల బాపురెడ్డి,చిత్తలూరి శ్రీనివాస్, మేకల కుమార్,జక్కా మహబూబ్ రెడ్డి,మిత్ర శ్రీనివాస్, వెంకటాచారి, బంగారు రమేష్, పింగిలి ఉష, నరేష్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్, వెన్నెం సోమిరెడ్డి, పంజా కల్పన, మహేష్ యాదవ్, శీలం హరిత, అనిత, యశోద, భవాని, రమేష్ నాయక్, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు,

# తార్నాక శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రిన్సిపల్ ప్రశాంతి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు15:** 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని తార్నాక శ్రీ చైతన్య పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు మొదటగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి తరువాత వందేమాతరశీ, జాతీయ గీతాని ఆలపించి పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి జాతీయ జెండాను ఎగరవేశారు ,తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయులు స్వాతంత్ర దినోత్సవం గురించి వారి వారి మాటల్లో ఉపన్యసించారు తరువాత జరిగిన కార్యక్రమంలో 100 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నారాయణగూడ జోన్ ఏజీఎం మొగల్నూర్ మహమ్మద్ అలీ పాల్గొని నేటి బాలలే రేపటి పౌరులు అని భారతదేశాన్ని అన్ని విధాలుగా మొదటి స్థాయిలో నిలిపే సత్తా నేటి బాలలు సొంతం చేసుకోవాలని అన్నారు ప్రిన్సిపల్ ప్రశాంతిగా మాట్లాడుతూ దేశభక్తి పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని వారు తెలియజేశారు ఈ సంవత్సరం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా మేరా భారత్ శ్రేష్ట భారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేష్ కోఆర్డినేటర్ పుల్లారావు రాజేంద్ర ప్రసాద్ సుధా షాలేబ్ డీన్ సృజన్ సి ఇంచార్జ్ జ్యోత్స్న ప్రైమరీ ఇన్చార్జ్ రేచల్ ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సారిక ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు



# నవభారత నిర్మాణంలో విద్యార్థులే భాగస్వాములు కావాలి










**- పుడమి హైస్కూల్‌లో మిన్నుముట్టిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు**

**- హాజరైన ప్రముఖులు..**

**ఆకట్టుకున్న విశిష్ట సందేశాలు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు15:** బోడుప్పల్‌లోని శ్రీనివాస కాలనీలో ఉన్న పుడమి హైస్కూల్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమం ఉత్సాహపూరితంగా సాగింది. **కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: ప్రిన్సిపాల్ పద్మిని** పాఠశాల ప్రిన్సిపాల్ పద్మిని వేడుకలకు అధ్యక్షత వహించి మాట్లాడారు.విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదువుకుంటూ తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను నిరంతరం గౌరవించాలని పిలుపునిచ్చారు. ప్రతీ విద్యార్థి బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదిగి, పటిష్టమైన నవభారత నిర్మాణంలో తమవంతు భాగస్వామ్యం అందించాలని ఆకాంక్షించారు. **క్రమశిక్షణ, వ్యాయామం జీవితానికి పునాది: ఎస్వీఎస్. మూర్తి** కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టాటా స్టీల్ కంపెనీ విశ్రాంత సెక్షన్ ఆఫీసర్ ఎస్.వి.ఎస్. మూర్తి మాట్లాడుతూ...జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి క్రమశిక్షణ, నిరంతర శారీరక వ్యాయామం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రోజువారీ జీవితంలో శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తేనే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ఉద్ఘాటించారు. **ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం: డాక్టర్ శ్రవంతి** ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రవంతి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సమతులాహారం తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. **సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జ్యువెల్ మేనేజర్ శంకర్** జ్యువెల్ మేనేజర్ శంకర్ మాట్లాడుతూ... నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులు సమయాన్ని ఏమాత్రం వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని, కష్టపడే తత్వాన్ని చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని సూచించారు. పుడమి హైస్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా దిగ్విజయం చేశారు.









# ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**● నిర్వహించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ ● ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధానకార్యదర్శి అర్వపల్లి నగేష్**

**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15:** ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 యూనియన్ వ్యవస్థాపకులు మామిడి సోమయ్య ఆదేశాల మేరకు ఖమ్మం లో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా, వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు టీడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 ఖమ్మం జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో కలిసి వారు జాతీయ పతాకానికి ఘనంగా వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో జర్నలిస్టులు, పత్రికారంగం వహించిన పాత్ర అత్యంత కీలకమైనదని గుర్తుచేశారు. ఆనాడు స్వాతంత్ర్య సమరయోధులు ఏ ఆశయాల కోసమైతే పోరాటం చేశారో, వాటిని నేటి తరానికి అందించడంలో మీడియా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. సమాజ హితమే ధ్యేయంగా పనిచేస్తున్న, జర్నలిస్టుల సంక్షేమం కోసం, వారి హక్కుల పోరాటం కోసం ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఐక్యమత్యంతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, అహర్నిశలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్న విలేకరుల సంక్షేమానికి తమ టీడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిజం వ్యవస్థలో పనిచేస్తున్న విలేకరులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు అందించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి మీకు న్యాయం జరిగే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.రాత్రింబవళ్లు సమాజం కోసం పనిచేసే విలేకరులకు ఐక్యతే ఆయుధమని, హక్కుల సాధన కోసం జర్నలిస్టులందరూ కలిసికట్టుగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఎలాంటి సమస్యనైనా సంఘం దృష్టికి తీసుకువస్తే ముందుండి పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి జర్నలిస్ట్ సమాజ హితాన్ని కోరుకుంటూ, నిజాయితీతో కూడిన వార్తలను ప్రజలకు అందించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, కిరణ్, లింగాల రామ్మూర్తి,నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎలుగోటి వెంకట్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, కార్యదర్శి కప్పల మధు గౌడ్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్ప, ఎర్ర రాజేంద్రప్రసాద్ పి.శ్రీను, వి.విజయ కుమారి, బి.వీరన్న, యాంకర్ కీర్తి జ్యోతి, బంక మధు, కిరణ్, వనం నరేష్, వాకచర్ల సురేష్, చల్లగుండ్ల సతీష్, కొండల్, షేక్ మీరా, షేక్ షబ్బీర్, మేదర నాగరాజు, చిన్నంశెట్టి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకలో సేవా స్ఫూర్తి.. ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల బహూకరణ





### ఎలుక రాజు ఉపేందర్ చిన్న కొండూరు సిపిఎం పార్టీ నాయకులు

**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా సీపీఎం నాయకులు ఏలుకరాజు ఉపేందర్ చిన్నకొండూరు ప్రాథమిక పాఠశాలకు కుర్చీలను బహూకరించారు. పుట్టినరోజు వేడుకను సేవా కార్యక్రమంగా నిర్వహించి, విద్యార్థులకు ఉపయోగపడేలా పాఠశాలకు అవసరమైన కుర్చీలు అందించడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఏలుకరాజు ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని



అన్నారు. శిథిలావస్థలో ఉన్న చిన్నకొండూరు ప్రాథమిక పాఠశాల భవనాన్ని తొలగించి, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంలో విద్య అందేలా నూతన పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. పాఠశాల అభివృద్ధి విషయంలో అవసరమైన చోట తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ ముందుంటానని ఉపేందర్ తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పుట్టినరోజు వేడుకను ఆర్భాటాలకు పరిమితం చేయకుండా విద్యార్థుల కోసం సేవా కార్యక్రమంగా నిర్వహించిన ఏలుకరాజు ఉపేందర్‌ను గ్రామస్తులు అభినందించారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, విద్యా రంగం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్న ఆయన సేవా స్ఫూర్తి అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వేముల రమాదేవి, కే శిరీష, ఏ క్రాంతి, మారుపాక భాస్కర్, చైర్మన్ గడ్డం మంజుల సత్తయ్య, చెరుకు రమేష్ గౌడ్, తిగుళ్ల బిక్షపతి, మరియు పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తొర్రూరులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 15:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూరు అర్బన్ శాఖ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలుపుల శంకర్, మండల ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్, జిల్లా నాయకులు మంగళపల్లి యాకయ్య, చలువాది సత్యనారాయణ, గడల శేఖర్, కాగు నవీన్, దేవరకొండ విష్ణు, నిమ్మల సంపత్, గంధం రాజు, నూకల నవీన్ పాల్గొని ప్రసంగించారు. అలాగే మహిళా మోర్చా నాయకురాళ్ళు దూకుంట్ల విజయ, వెలగపూడి శోభా రాణి, బూత్ అధ్యక్షులు గట్ల భరత్, నర్కుటి ఛలపతి రాజ్, తూర్పాటి సాయి ముకేష్, శ్రీనివాస్ చారి, సర్వి వెంకటేష్, ధరావత్ తేజస్, కొండపల్లి శ్రీనువాస్, తూర్పాటి మోహిత్, బబ్లూ, బొల్లు ప్రవీణ్, నడిగడ్డ సంపత్ మరియు ఇతర జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు అండగా.. ప్రతిభకు నగదు ప్రోత్సాహం

- దోర్నాల శ్రీనివాస్ చిన్న కొండూరు గ్రామ వార్డు సభ్యులు




**తొలి అక్షరం/చౌటుప్పల్.ఆగష్టు 15:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తనవంతు సహకారంగా 202526 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు చిన్నకొండూరు గ్రామ వార్డు సభ్యులు దోర్నాల శ్రీనివాస్ నగదు బహుమతులు అందజేశారు. పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన చెరుపల్లి నికిత, చందన, గడ్డం శ్రీ విష్ణు సాయిలకు నగదు ప్రోత్సాహకాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా దోర్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తనవంతు కృషిగా నగదు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తించాలి...

### అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా భాగస్వాములు కావాలి

### ఉద్యోగులు తమ విధులను సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలి

### జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,ఆగస్టు-15:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను, త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం ద్వారా లభించిన హక్కులతో పాటు ప్రతి ఒక్కరిపై బాధ్యతలు కూడా ఉన్నాయని తెలిపారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, తమ విధులను సమర్థవంతంగా, నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ట్రినిటీ హైస్కూల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**తొలి అక్షరం/చౌటుప్పల్: ఆగష్టు 15:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలోని ట్రినిటీ హైస్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జీని మంజుల జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులు, ఉపాధ్యాయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ ఉజ్జీని మంజుల మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. వారి త్యాగాల స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ విన్యాసాలు, ఆకట్టుకునే పిరమిడ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా రెపరెపలు

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**మహనీయుల త్యాగాల స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: చిలువేరు సమ్మయ్య గౌడ్**

**కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా దేశ సమగ్రత, ఐక్యత కోసం కలిసి పనిచేయాలి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 15:** కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమాజ అభ్యున్నతికి అంకితభావంతో పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్, కేసముద్రం మున్సిపాలిటీ చైర్మన్ సున్నిత వెంకన్న నాయక్, దామరకొండ ప్రవీణ్, సామల నరసయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ అయూబ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్‌తో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

### న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు15:** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ నేటి యువత దేశభక్తి పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు మాస్టర్ అహ్మద్ ఖాన్. కానీ నేడు యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారారాని భాద్యతలు మరిచిపోయారాని అన్నారు. ఇప్పటికైనా యువత చెడు వ్యాసనాలకు బానిసలుగా కాకుండా క్రమశిక్షణ, భాద్యతలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా నేడు మహిళలకు, బాలికలకు రక్షణ లేకుండ పోయిందని మహిళా అర్ధరాత్రి ఒంటరిగా తిరిగినప్పుడే నిజమైన స్వతంత్రం వచ్చినట్టు అని గాంధీ గారు చెప్పారు కానీ ఇప్పుడు మహిళలు రాత్రి కాదుకదా పగలు కూడా స్వేచ్ఛ గా తిరిగే పరిస్థితి లేదు. అందుకే మహిళలు, బాలికలు ఆత్మరక్షణ కొరకు కుంగ్ ఫు, కరాటే వంటి విద్యలను నేర్చుకోవాలని వాటి ద్వారా తమను తాము రక్షించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ విద్యల వల్ల శరీరం దృఢత్వం గా ఉండి ఎన్నో ఆరోగ్య సమస్యలు రాకుండ ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరు కుంగ్ ఫు, కరాటే, ఇంకా వేరే విద్యలు నేర్చుకొని తమని తాము కాపాడుకుంటూ దేశానికి మరింత సేవా చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరికి న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ తరుపున స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# చేనేత సహకార సంఘ భవనంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగష్టు 15:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్‌లోని సంఘ భవన ఆవరణలో శనివారం ఉదయం 9:25 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు శ్రీ బడుగు మోహన్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ అధ్యక్షులు శ్రీ చిక్క నరసింహ, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ గోశిక వినయ్ హాజరయ్యారు. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ గోశిక శ్రీకాంత్, కార్యదర్శి శ్రీ కాటబత్తిని భీమయ్య, కోశాధికారి శ్రీమతి బడుగు సావిత్రమ్మతో పాటు పలువురు డైరెక్టర్లు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అలాగే శ్రీ మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు శ్రీ బడుగు జయప్రకాష్, జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ గుర్రం నరసింహ, మాజీ అధ్యక్షులు శ్రీ గోశిక చక్రపాణి, శ్రీ మార్కండేయ స్వామి దేవస్థానం ధర్మకర్త శ్రీ గుర్రం వెంకటేశం, మాజీ కార్యదర్శి శ్రీ గడ్డం యాదగిరి, శ్రీ గోష్క రవి, శ్రీ బత్తుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, వారి త్యాగాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగష్టు 15:** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మన్మధ కుమార్ గారి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ సేవలో పోలీసుల బాధ్యత, క్రమశిక్షణతో విధులు నిర్వహించడం, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేయాల్సిన ఆవశ్యకతను ఇన్‌స్పెక్టర్ మన్మధ కుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొని దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటారు.

# విద్యార్థులకు ప్లేట్లు పుస్తకాలు ఇతర సామాగ్రి పంపిణీ

**- బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్.**



**తొలి అక్షరం/వలిగొండ, ఆగష్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాలుగాలువా ప్రాథమిక పాఠశాలలో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఎల్లే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు హ్యాండ్‌రైటింగ్ పుస్తకాలు,ఫుడ్ ప్లేట్ కిట్లు (ప్లేట్, కప్పు, గ్లాస్) పంపిణీ చేయడం జరిగింది.విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఆరోగ్యకరమైన జీవనశైలికి తోడ్పడేలా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం ఎంతో అభినందనీయం అన్నారు.

# పదవ తరగతి పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి ఆర్థిక సాయం అందజేత



**తొలి అక్షరం/వలిగొండ, ఆగష్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోకారం గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఎల్లే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరపు రాజ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్లకు నగదు బహుమతులు అందజేయడం జరిగింది.విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను గుర్తించి అందించిన ఈ నగదు ప్రోత్సాహకం ఎంతో అభినందనీయం. ఈ కార్యక్రమంలో రమేష్, మల్లేష్, ధనయ, రాము, కృష్ణ, శ్రీశైలం, భాషయ్య, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రశంసా పత్రం అందుకున్న ఆయుర్వేద వైద్యుడు రవికుమార్



**తొలి అక్షరం/పెద్దవంగర, ఆగష్టు 15:** మండలంలోని వద్దేకొత్తపల్లి గ్రామంలో ఆయుర్వేద వైద్యశాలలో ఆయుర్వేద వైద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్ రవి కుమార్ ప్రశంసా పత్రం అనుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డాక్టర్ రవి కుమార్‌కు ప్రశంస పత్రాన్ని అందజేశారు.**వైద్య సేవలకు గుర్తింపు** ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రవి కుమార్ సేవలను గుర్తించి ఈ ప్రశంసా పత్రం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రశంస పత్రం అందుకోవడం పట్ల డాక్టర్ రవి కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లోనూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న వద్దకొత్తపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తపరిచారు.

# వెలువర్తిలో మహా రక్తదాన శిబిరం

**• స్వతంత్ర దినోత్సవ సందర్భంగా హాజరైన సీఐ, ఎంపీడీవో, ఎస్సై**



**తొలి అక్షరం/వలిగొండ ఆగష్టు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం మహా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా రామన్నపేట సీఐ రవి, స్థానిక ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు హాజరై శిబిరాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ వెలువర్తి గ్రామంలో మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యూత్ అసోసియేషన్ సభ్యులకు అదేవిధంగా రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడే 32 మంది రక్త దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా సమాజానికి అవసరమయ్యే ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ వచ్చే తరం యువతకు ఆదర్శప్రాయంగా ఉండాలని అభినందించారు. ఈ రక్తదాన శిబిరాన్ని యాదాద్రి తలసేమియా బ్లడ్ సెంటర్ భువనగిరి, యశోద హాస్పిటల్ మలక్ పేట్ డాక్టర్లచే హెల్త్ చెకప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, గౌరవాధ్యక్షులు ఉక్కుర్తి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లం నరేష్, దాసబోయిన వెంకట్, బూడిద రాజు, ఉపాధ్యక్షులు వేముల మణికాంత్, ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కూచిమల్ల నాగేష్, కార్యదర్శి మల్లం మహేష్, మల్లం భాను, బుడిగె బాలకృష్ణ, ఇంజమూరి శేఖర్, కూచిమల్ల శ్రీకాంత్, ఎడవల్లి విజయ్, కూచిమల్ల నాగేంద్ర, కోశాధికారి మల్లం సాయి, సంస్కృతి కార్యదర్శి మల్లం వెంకటేశం, బూడిద కిషన్ కూచిమల్ల కుమార్, సహాయకార్యదర్శి కలుకూరి మహేష్, సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్, ఉప సర్పంచ్ బూడిద నాగరాజు, వార్డు మెంబర్లు, సెక్రటరీ జి. గిరిబాబు, మాజీ యూత్ అధ్యక్షులు ఎడవల్లి నరసింహ, బైరు సైదులు, తుమ్మల వెంకటరెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, కేర్చిపల్లి సర్పంచ్ మద్దెల మంజుల, కలుకూరి రాములు, కాసుల పెద్దలు, చెవ్వ వెంకటేశం, గుండు శేఖర్, కలుకూరి లక్ష్మణ్, ఎల్లయ్య, బూడిద బిక్షం, మల్లం హరిప్రసాద్, ఎడవల్లి జయప్రకాష్, శామల కొండల్ రెడ్డి, చెవ్వ మధు, చెముడాల మల్లేష్, బూడిద రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరిగడ్డలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం: సర్పంచ్ చందు నాయక్**

**సమరయోధుల త్యాగాలను స్మరించిన ఉప్పరిగడ్డ గ్రామ ప్రజలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగష్టు15:** ఫరూక్‌నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ చందు నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వేచ్ఛా భారత నిర్మాణం కోసం వారు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి ప్రభుత్వ కార్యక్రమాలతోనే సాధ్యం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజలు ఐక్యంగా ఉంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతయ్య శ్రీలత, గ్రామ కార్యదర్శి అశోక్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా గ్రామంలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసింది.

# శ్రీ కాకతీయ హైస్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**- యువతలో నాయకత్వ స్ఫూర్తి నింపిన స్వాతంత్ర్య వేడుకలు**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగష్టు15:** శ్రీ కాకతీయ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, క్రమశిక్షణతోపాటు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా, డా. రంగనాథన్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థుల్లో బాధ్యత, నాయకత్వ లక్షణాలు, సమిష్టి భావనను పెంపొందించే ఉద్దేశంతో ఎస్‌పీఎల్, సీపీఎల్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్‌రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. విద్యతోపాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని సమాజ, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జాతీయ జెండా రంగులను ప్రతిబింబించే ప్రత్యేక వస్త్రధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. దేశభక్తి నినాదాలు, విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం జాతీయ స్ఫూర్తితో మార్మోగింది.,ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బందిని అతిథులు అభినందించారు.

# గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుదల ప్రభుత్వ ప్రాధాన్యత

**• రవాణా మెరుగుదలతో అభివృద్ధికి ఊతం • బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్లతో పలు పనులకు డిప్యూటీ సీఎం శంఖుస్థాపన**



**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి, ఆగష్టు-15:** గ్రామీణ రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శనివారం పలు కీలక అభివృద్ధి పనులకు వేడుకగా శంఖుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ముఖ్యమైన అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు.బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామం నుండి దబ్బాకుపల్లి గ్రామం వరకు రూ. 4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ లింక్ రోడ్డు పనులకు, చొప్పకట్లపాలెం ఎస్సీ కాలనీలో రూ. 1.06 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రహదారుల (ఇంటర్నల్ సీసీ రోడ్లు) నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. అనంతరం రామాపురం గ్రామం నుండి పాతర్లపాడు వరకు రూ. 2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతో గ్రామాలకు మెరుగైన రవాణా వసతులు అందుబాటులోకి వస్తుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# విద్య ద్వారానే సామాజిక వికాసం

**క్యాలెండర్ ప్రకారమే నిర్మాణాలు పూర్తి కావాలి**

**బోనకల్ యంగ్ ఇండియా స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి, ఆగష్టు-15:** విద్య ద్వారానే సామాజిక వికాసం సాధ్యం అవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలన్నారు. అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజం నిర్మాణ అవుతుందన్నారు. శనివారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు, అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని, పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న తరగతి గదులను, హాస్టల్ సముదాయాలను, సైన్స్, కంప్యూటర్స్ ఇతర ల్యాబ్ భవనాలను డిప్యూటీ సీఎం పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. జూనియర్ హాస్టల్స్ విభాగానికి సంబంధించి నాలుగు నిర్మించాల్సి ఉండగా ఇప్పటికే మూడు పూర్తయ్యాయని అధికారులు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఇతర నిర్మాణాలను కూడా కేలండర్ ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరూ ఒకేచోట చదువుకోవాలని లక్ష్యంతోనే ఈ పాఠశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒకే చోట విద్యను అభ్యసిస్తే వసుదైక కుటుంబ భావన అందరిలోనూ ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఈ బుగ్గయ్య, ఆర్ అండ్ ఎస్ ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫరూక్ నగర్ మండల్ అధ్యక్షులు వానరాసి స్వామికి బేడా బుడగ జంగం సంఘం ఘన సత్కారం

**- ప్రజా సేవలో ముందుండాలి సంఘం అభివృద్ధికి తోడ్పడాలి**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగష్టు15:** ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు, నాగులపల్లి వార్డు సభ్యుడు వానరాసి స్వామి ని నాగులపల్లి బేడా బుడగ జంగం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు వానరాసి స్వామిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సంఘం సభ్యులు మాట్లాడుతూ వనరాసి స్వామి సేవలను అభినందించారు. సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా తోడుండాలని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గం బేడా బుడగ జంగం సంఘం అధ్యక్షులు తూర్పాటి వెంకటేష్, సంఘం నాయకులు వారణాసి యాదయ్య, వారణాసి అంజయ్య, మొగుటం యాదయ్య, వనవాసి రాములు, మల్లేష్, రామచంద్రయ్య, కిష్టయ్య,గ్రామ 8 వార్డు సభ్యులు మోటం కుమార్, కుమార్, మొగుటం మహేష్, మొగుటం రామస్వామి,వానవాసి రవీందర్, మోగుటం చిన్న యాదయ్య, మొగుటం పెద్ద యాదయ్య, మొగుటం అంజయ్య, మొగుటం చంద్రయ్య, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకు చేరేలా ఉద్యోగులు కృషి చేయాలి**

**కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, జడ్పీ కార్యాలయాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. జాతీయ జెండా ను అవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు-15:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, మహనీయుల ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకుముందు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత



రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, నేటి స్వేచ్ఛ వెనుక ఎన్నో త్యాగాలు ఉన్నాయన్నారు. ప్రజలు బాధ్యతతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఉద్యోగులు నిబద్ధతతో సేవ చేయాలని, దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న సమసమాజ స్థాపన, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజలందరూ పరస్పర సోదరభావంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా సమష్టి కృషి చేయాలని, ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షారైనా, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఈఈ మహేష్ బాబు, కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరాయగుట్ట తండా గ్రామ పంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా

- వార్డు సభ్యులకు బాధ్యతలు.. గిరాయగుట్ట తండా అభివృద్ధికి కొత్త బాట
- 8 వార్డులకు 8 బాధ్యతలు.. సర్పంచ్ వినూత్న నిర్ణయం
- అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యం.. వార్డు సభ్యులకు బాధ్యతలు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు15:** ఫరూఖ్‌నగర్ మండలం గిరాయగుట్ట తండా గ్రామ పంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కృష్ణవేణి హరినాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, గ్రామాభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు సర్పంచ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎనిమిది మంది వార్డు సభ్యులకు ఎనిమిది రకాల బాధ్యతలను కేటాయించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇంకుడు గుంతలు, విద్యా సంస్థల అభివృద్ధి, ఇంటి పన్నులు, ఎల్ఈడీ లైట్లు, క్రీడలు, పారిశుధ్యం, హరితహారం, నర్సరీ, మిషన్ భగీరథ, బోర్ మోటార్లు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. ప్రతి సభ్యుడు తమకు కేటాయించిన రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ విధానం గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు, కార్యదర్శి వంశీకృష్ణ, మాజీ సర్పంచ్ రాములు నాయక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఆల్ఫా ఫిట్‌నెస్ సెంటర్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**ఆల్ఫా ఫిట్‌నెస్‌లో రెపరెపలాడిన జాతీయ జెండా**

**ఎస్సై ప్రణయ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ**

**ఫిట్‌నెస్ సెంటర్‌లో దేశభక్తి చాటిన యువత: మహేష్ ఉదయ్**




**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు15:** షాద్‌నగర్ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో బజాజ్ షోరూం భవనం రెండో అంతస్తులో ఉన్న ఆల్ఫా ఫిట్‌నెస్ సెంటర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణ ఎస్సై ప్రణయ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి దేశభక్తిని చాటారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని ఎస్సై ప్రణయ్ సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి వ్యాయామం, క్రమశిక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆల్ఫా ఫిట్‌నెస్ సెంటర్ నిర్వాహకులు మహేష్, ఉదయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిమ్ సభ్యులు, యువత, ఫిట్‌నెస్ ప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా సభ్యులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల సందర్భంగా ఫిట్‌నెస్ సెంటర్‌లో దేశభక్తి వాతావరణం నెలకొంది.

# సహకార సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండానీ ఆవిష్కరించిన నెక్కొండ మండల సోసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 15:** వరంగల్ జిల్లాని కొండ మండల కేంద్రంలో పంద్రాగస్టు పురస్కరించుకొని నెక్కొండ పట్టణం లోని సహకార సంఘ కార్యాలయం లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన నెక్కొండసోసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ,నెక్కొండమార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ నెక్కొండ పిఎసిఎస్ డైరెక్టర్స్ కేవీ సుబ్బారెడ్డి కదురు సాంబయ్య, భూక్యా వనిత కొదటి వెంకటేశవర్ రావు డెసు కుమారస్వామి రాయపురం భాస్కర్ పసునూటి లక్ష్మి నారాయణ, చింతల వేణు గోపాల్, మందటి శ్రీధర్ రావు అలవాల వజ్రమ్మ మట్టే వెంకటయ్య గాజుల కుమారస్వామి జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘునాథ్ నర్సంపేట కోర్టు ఏ జి




పి బండి శివ కుమార్ సెల్ మండల అధ్యక్షులు పోలిశెట్టి బాను సోసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి దుడిమెట్ల కొమురయ్య జమ్ముల సోమయ్య మామిండ్ల మల్లారెడ్డి బొమ్మేరాబోయిన రమేష్ కునూసూత్ నైజాం తాల్లూరి నర్సింహా స్వామి మహ్మద్ ఖలీల్ మాజీ సోసైటీ అధ్యక్షులు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయకులు గరికపాటి కృష్ణ రావు రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోతం రెడ్డి చల్లా పాపి రెడ్డి ఇండ్ల రవీందర్ మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ వార్డ్ సభ్యులు మౌటం మౌనిక -కృష్ణశీరాజు మెరుగు విజయ్ కూడికల కుమారస్వామి గుంటుపల్లి ప్రభాకర్ రావు వజ్రాల వెంకట్ రెడ్డి ముచ్చా వెంకటేష్ రెడ్డి మిన్న కంటి నవీన్ రావు బత్తుల సుబ్బారెడ్డి మహ్మద్ అమీర్ రావుల మధుకర్ రెడ్డి ముద్రబోయిన శ్రీకాంత్ చల్లా విష్ణు కక్కెర్ల విజయ రామరావు శిరీష -రాము కందిక ఉమా యాట శ్రావణి చొప్పరి జ్యోతి వనం యాకంతం రావుల కొండల్ రెడ్డి తాళ్లపెల్లి భాస్కర్ బానోత్ శ్రీకాంత్ గంధం సుధాకర్ కొల్లి రామచంద్రరెడ్డి గట్ల వరుణ్ సోసైటీ సీఈఓ మేకల జనార్దన్ పొట్లపెల్లి సురేష్ అస్మా వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని పుట్టి పెరిగిన పోలీస్ ప్రశాంత్‌కు ప్రశాంస పత్రం



**తొలి అక్షరం /పెద్దవంగర ఆగష్టు 15:** 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని పెద్దవంగర పోలీస్ స్టేషన్ నందు స్టేషన్ రైటర్ గా ఉత్తమ సేవలు అందించినందుకు గాను మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియం నందు స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాలలో భాగంగా గౌరవ ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ గారి చేతుల మీదుగా గౌరవ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్ పి గార్ల ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. ఈయొక్క ప్రశాంస పత్రం అందుకుందుకు నేను చేస్తున్న సేవా ఈరోజు కాదు ఎప్పటికైనా ఇలానే చేస్తానని ఇలాంటి అవార్డులు మారిన్నో తీసుకోవాలని నన్ను నమ్ముకున్న నాయొక్క వృత్తిపరంగా నేను ఎంతో సంతోష పడ్డానని తెలియచేసారు

# కూసుమంచిలో ఘనంగా 'ఆర్.సి. కన్సల్టెంట్' కార్యాలయ ప్రారంభోత్సవం

**తొలి అక్షరం/కూసుమంచి, ఆగస్టు 15:** కూసుమంచి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఆర్.సి. కన్సల్టెంట్' కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. కూసుమంచి ఎం.ఆర్.ఓ. కార్యాలయం పక్కన, నెలకొండపల్లి రోడ్‌లో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన మంద నవ్య గారు జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు నీలకంఠం నవీన్ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన వివిధ ఆర్థిక, రిజిస్ట్రేషన్ సంబంధిత సేవలను ఒకే వేదిక ద్వారా అందించాలనే ఉద్దేశంతో ఆర్.సి. కన్సల్టెంట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధానంగా అతి తక్కువ వడ్డీకే బంగారు రుణాలు, హౌస్ లోన్స్, పర్సనల్ లోన్స్, రిజిస్ట్రేషన్లు తదితర సేవలను ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు నీలకంఠం నవీన్ తెలిపారు. బంగారం అవసరం ఉన్న సమయంలో ప్రజలకు



సులభమైన రుణ సదుపాయం కల్పించడంతో పాటు, వారి అవసరాలకు అనుగుణంగా తగిన మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు ఆర్థిక అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో, సరైన సమాచారం అందించి అవసరమైన సేవలను సులభతరంగా పొందేలా తమ సంస్థ ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. ఖాతాదారుల నమ్మకమే తమకు ముఖ్యమని, పారదర్శకతతో కూడిన నాణ్యమైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని నీలకంఠం నవీన్ పేర్కొన్నారు. కూసుమంచితో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా తమ సేవలు అందుబాటులో ఉండేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా బంగారు రుణాల కోసం వచ్చే ఖాతాదారులకు అతి తక్కువ వడ్డీ రేట్లతో రుణ సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు హాజరై ఆర్.సి. కన్సల్టెంట్ నిర్వాహకులు నీలకంఠం నవీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రారంభమైన ఈ కార్యాలయం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన అతిథులకు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు సంస్థ నిర్వాహకులు నీలకంఠం నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తోలుపునూరి శారద- భాషయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతుల అందజేత

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 15:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిపంపుల గ్రామంలో తోలుపునూరి శారదా భాషయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా క్రీడల్లో పాల్గొన్నటువంటి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం అదేవిధంగా పదవ తరగతి ఫలితాల్లో ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు షీల్డ్ మరియు ప్రైజ్ మనీ ఇచ్చి శాలువ తో వారిని సత్కరించడం జరిగింది ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ తోలుపునూరి చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రోత్సహించడం వారి ప్రతిభను గుర్తించడం చాలా ఆనందంగా ఉన్నదని భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వారా ముందుకు తీసుకెళ్తానని ఈరోజు ట్రస్ట్ ప్రారంభించడం గర్వకారణంగా ఉందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి గ్రామ సర్పంచి బొడ్డుపల్లి వెంకటేశం ఉప సర్పంచ్ క్రాంతి వార్డు మెంబర్లు మాజీ సర్పంచులు ఉయ్యాల లక్ష్మీనరసు కట్ట యాదయ్య మాజీ ఎంపిటిసి పారిజాత గ్రామ పెద్దలు మన్యం పద్మా రెడ్డి శోభారాణి మిర్యాల శ్యాంసుందర్ ప్రభాకర్ చారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎన్నికపై అభిప్రాయ సేకరణ...

**బరిలో 11 మంది పేర్లు... విడి విడిగా అభిప్రాయాలు**

**మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ వైపు మొగ్గు...!**

**తొలి అక్షరం/నేలకొండపల్లి, ఆగస్టు 15:** కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష పదవి కోసం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయం లో శనివారం అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. మండల అధ్యక్షుడు గోవిందరావు సమక్షంలో అభిప్రాయ సేకరణ ను ప్రారంభించారు. తొలుత పట్టణ అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉండే పేర్లు ఇవ్వాలని కోరటంతో పట్టణం కు చెందిన 11 మంది కాంగ్రెస్ నాయకులు తమ పేర్లను కమిటి కి అందించారు. వారిలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, కనమర్లపూడి రమేష్! లక్కం ఏడుకోండలు, కొడిరెక్క వినోద్, సుభాన్, లింగం శ్రీను, నాగిరెడ్డి, కె.సీతారాములు, మేకపోతులు సురేష్. కాశిబోయిన మల్లయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు లు పోటీ కి సిద్ధమని రంగంలో నిలిచారు. కాగా 11 మంది తో మండల కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా చర్చించారు. అధ్యక్ష పదవి కోసం ఒకరి పేరు ను సూచించాలని కోరారు. మెజార్టీ అభ్యర్థులు మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ పేరు ను సూచించినట్లు సమాచారం. అదే విధంగా పట్టణం కు చెందిన సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు దాదాపు వంద మందిని విడి విడి గా 11 మంది అభ్యర్థిత్వం పై అభిప్రాయం చెప్పాలని సూచించారు. ఈ మేరకు అత్యధికంగా రాయపూడి నవీన్ వైపు మొగ్గ చూపారు. మొత్తం మీద రాయపూడి నవీన్ పేరు ఏకగ్రీవంగా ప్రకటించే అవకాశం ఉంది.



# బీసీ సేన జిల్లా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి:బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను**

**దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడి పాత్ర కీలకం: బీసీ సేన**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 15:** షాద్‌నగర్ పట్టణంలోని బీసీ సేన రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా సదర్ శ్రీను మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా భారతదేశానికి రాజ్యాంగం లభించిందని అన్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ నీతి, నిజాయితీతో సమాజంలో మెలగాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జయ శ్రీకాంత్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు సరస్వతి, ఉపాధ్యక్షురాలు పద్మ, నందిగామ మండల అధ్యక్షుడు అగ్గి మహేష్, మూడవ వార్డు అధ్యక్షురాలు బాలమణి, నాలుగో వార్డు అధ్యక్షురాలు అనసూయ, వరుణ్, అనిల్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో మహిళ హత్య కేసు ఛేదన

**పెళ్లికి నిరాకరించడంతో ఘర్షణ..**

**కర్రతో తలపై కొట్టి హత్య**

**నిందితుడు సయ్యద్ బషీర్ అరెస్ట్..**

**జుడీష్యల్ రిమాండ్‌కు తరలింపు**

**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 15:** చౌటుప్పల్ మండలం పెద్దకొండూరు గ్రామానికి చెందిన ఎం.డి. సలీమా (38) అదృశ్యమైన కేసును చౌటుప్పల్ పోలీసులు దర్యాప్తు చేసి ఛేదించారు. పోలీసుల వివరాల ప్రకారం.. జూలై 25న ఉదయం 10 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన సలీమా తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె తల్లి ఎం.డి. పెద్ద సైదాబీ ఆగస్టు 1న చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామానికి చెందిన లిసయ్యద్ బషీర్ (37)లిను పోలీసులు విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. జూలై 25న



మధ్యాహ్నం భువనగిరి బస్టాండ్‌లో సలీమాను బషీర్ తన పల్సర్ మోటార్‌సైకిల్‌పై ఎక్కించుకొని తుర్కపల్లి రోడ్డులోని వెంకటాపురం గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరి మధ్య కొంతసేపు మాట్లాడుకున్న అనంతరం ఘర్షణ చోటుచేసుకుంది. సలీమా తనను పెళ్లి చేసుకోవాలని కోరగా బషీర్ నిరాకరించడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో సలీమాను వదిలించుకోవాలనే ఉద్దేశంతో పక్కనే ఉన్న కర్రతో ఆమె తల వెనుక భాగంలో బలంగా కొట్టడంతో కిందపడిపోయి అక్కడికక్కడే మృతి చెందినట్లు నిందితుడు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.



నిందితుడు సయ్యద్ బషీర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి జుడీష్యల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్మధ కుమార్ వెల్లడించారు.

# శ్రీ భాగ్యనగర్ కాలనీలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**- 18వ వార్డులో దేశభక్తి చాటిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు15:** షాద్‌నగర్ 18వ వార్డు శ్రీ భాగ్యనగర్ కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కత్తి చంద్రశేఖరప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ సంతోషి చందూలాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు దేశభక్తి నినాదాలతో జాతీయ జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, రిటైర్డ్ ఉద్యోగులు, యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో సేవాభావం చాటిన ఏన్కూర్ ప్రెస్‌క్లబ్

**- పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ**

**- ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సందీప్ కుమార్ నాయక్‌కు డాక్టర్ బాలకృష్ణ ఘన సన్మానం**

**- జర్నలిజంతో పాటు సామాజిక సేవలో ముందుండటం అభినందనీయం: వైద్యాధికారీ**

**తొలి అక్షరం/ఏన్కూర్ ఆగస్టు 15:** సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా సేవా కార్యక్రమాల్లోనూ జర్నలిస్టులు ముందుండాలని చాటుతూ ఏన్కూర్ ప్రెస్ క్లబ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏన్కూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సందీప్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న అనంతరం పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సందీప్ కుమార్ నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ.... స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఆసుపత్రికి వచ్చి రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తూనే మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలోని నిరుపేదలు, రోగులు, అవసరంలో ఉన్న వారికి చేయూతనిచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలతో పాటు ఇటువంటి సంఘాలు ముందుకు రావాలని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సందీప్ కుమార్ నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల వృత్తిపరమైన బాధ్యత అయితే, అవసరంలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ ఏన్కూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, రోగులు ప్రెస్ క్లబ్ సభ్యులు గోపికృష్ణ, అశోక్ రెడ్డి, ఇస్లావత్ నరసింహ, భావుసింగ్, గోపాల్ రావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు స్వరూప రాణి



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 15:** రామన్నపేట మండలం గర్ల్స్ హై స్కూల్ నందు 2025- 26 విద్య సంవత్సరంలో సోషల్ టీచర్ స్వరూప రాణి పదవ తరగతి బోర్డు ఎగ్జామ్ నందు 90కి పైగా మార్కులు సాధించిన తొమ్మిది మంది విద్యార్థులకు 500 రూపాయల చొప్పున విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి అందించడం జరిగినది. నోముల. అర్చిత సాత్విక ఉమామహేశ్వరి దీక్షిత నందిని మొత్తం తొమ్మిది మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి సబ్జెక్టు టీచర్ స్వరూప రాణి అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రహీ మున్నిసా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తాం

**అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం**

**ప్రజలకు పారదర్శకంగా సేవలందించడమే లక్ష్యం: తహసీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి**

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 15:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు కృషి చేస్తున్నామని రామన్నపేట తహసీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన అనంతరం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయుల సమక్షంలో మండల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. రామన్నపేట మండలం మొత్తం 55,477



ఎకరాల భూ వైశాల్యం కలిగి ఉండగా, అందులో 32,996 ఎకరాలు వ్యవసాయానికి అనుకూలమైన భూమి, 22,481 ఎకరాలు వ్యవసాయానికి అనుకూలం కాని భూమిగా ఉందన్నారు. మండలంలో మొత్తం 21 గ్రామపంచాయతీలు ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మండల జనాభా 51,534 కాగా, పురుషులు 25,683, మహిళలు 25,581 మంది ఉన్నారని వివరించారు. ఎస్సీ జనాభా 16,053, ఎస్టీ జనాభా 580, బీసీ జనాభా 34,951గా ఉందన్నారు. 202526లో నిర్వహించిన ఇంటింటి సర్వే ప్రకారం మండలంలో 17,829 ఇళ్లు ఉన్నాయని, 17,464 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ఆగస్టు వరకు ప్రభుత్వం 55,325 యూనిట్ల రేషన్ బియ్యం అందించిందన్నారు. భూభారతి ద్వారా మండలంలో 17,029 రిజిస్ట్రేషన్లు జరిగాయని, వీటి ద్వారా ప్రభుత్వానికి రూ. 26,97,29,664 ఆదాయం సమకూరిందన్నారు. మండలంలో మొత్తం 28,883 మంది పట్టాదారులు ఉండగా, ఇప్పటివరకు 18,939 పాస్‌పుస్తకాలు జారీ చేసినట్లు తెలిపారు. 2024 నుంచి 2026 వరకు ప్రభుత్వం 603 కల్యాణలక్ష్మి చెక్కులు, 24 షాదీ ముబారక్ చెక్కులు అందించిందని, ఒక్కో లబ్ధిదారుడికి రూ. 1 లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తహసీల్దార్ తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# ఘనంగా నెక్కొండలో "80వ స్వాతంత్ర్య దినోత్సవ" వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 15:** ఆగస్టు-15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నెక్కొండ పట్టణం రాజీవ్ నగర్ కాలనీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన మండల బి ఆర్ యర్టీ సీనియర్ నాయకులు,అడ్వకేట్ శ్రీ కొమ్ము రమేష్ యాదవ్ అనంతరం నెక్కొండ మండల ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం ప్రముఖ పాత్ర పోషించిన ఎందరో త్యాగమూర్తులను ఈ సందర్భంగా స్మరించుకోవడం జరిగింది. పై కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న గారు,నాయకులు కారింగుల సురేష్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన వీరభద్రం,రామాలయం కమిటీ మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,వాగ్య నాయక్,ఈదునూరి వెంకన్న,కొయ్యడ శ్రీనివాస్,బొడ్డుపల్లి రాజు,ఈదునూరి దిలీప్,ఆకులపల్లి నరేష్,పలుసం నవీన్,మూడు శ్రీను,వినయ్,కొంగరి రవి,లావుడ్యా నరేష్,పోలిశెట్టి చరణ్,పాకాలపాటి రవి,సందీప్,వెంకట్రావు,నరేందర్,దుగ్యల అఖిల్,అభి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# వేములకు 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గంగుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 15:** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లాలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఈ సందర్భంగా R,B గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన రామన్నపేట, మండల నాయకులు మాజీ సర్పంచ్ గంగుల వెంకట రాజిరెడ్డి మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి పూస బాలకృష్ణ. తదితరులు పాల్గొన్నారు

# సెయింట్ థెరిస్సా హైస్కూల్లో 80వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన సెయింట్ థెరీసా ప్రిన్సిపల్ కరస్పాండెంట్ చల్లా మమతయాకుబ్ రెడ్డి**

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ తెరిస్సా హైస్కూల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్ చల్లా మమతయాకుబ్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి 80వ,స్వతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థిని,విద్యార్థుల తో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలను స్పీచెస్ పోటీలను నిర్వహించడం జరిగింది. చల్లా యాకుబ్ రెడ్డి మాట్లాడుతూ 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో భారతదేశం ఇంకా ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, మౌలిక వసతులను ఉపయోగించి వ్యవసాయ, పారిశ్రామిక, సేవల రంగాన్ని అభివృద్ధి పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగా నో కృషి చేస్తున్నాయని కొనియాడారు..స్వతంత్ర భారతదేశంలో భావి,భారత పౌరులంతా కుల,మత,భేదాలు లేకుండా సమానత్వంతో అభివృద్ధి ఆకాంక్షిస్తూ ముందుకు వెళ్లాలని విద్యార్థిని విద్యార్థులు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడాలని పాఠశాల ఆవరణంలోని విద్యార్థి వని,విద్యార్థుల సమక్షంలో వివరించడం జరిగింది. స్వతంత్ర దినోత్సవ వేడుకలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా బంజరపల్లి గ్రామపంచాయతీలో పంద్రాగస్టు వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా భుక్య రమేష్ రాథోడ్ ఆవిష్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ సిద్ధించడానికి కృషిచేసిన మహనీయుల సేవలను కొనియాడుతూ అమరులను స్మరించుకోవడం జరిగింది. వారి అడుగుజాడల్లో నడిచే సిద్ధించిన స్వాతంత్రాన్ని భావితరాలకు మంచి చేకూరేలా మంచి ఆశయాలతో గ్రామ ప్రజలందరూ ముందుకు సాగాలని కోరుడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు, వార్డు మెంబర్లు రాజు మహేశ్వరి, శ్రీనివాస్ మంద ఉప్పు స్వామి మౌనిక రాజు స్వాతి అనిల్ వీరస్వామి రామచంద్ర సెక్రెటరీ బిర్రు రాధిక మరియు జనగాం వెంకటేశ్వర్లు రాజారాం సతీష్ తిరునాల్ శేఖర్ భూక్య భద్రం నాగరాజు రాజేష్ ఖన్నా రామన్న బాబు భాస్కర్ విక్రం రాజేందర్ కృష్ణ మరియు గ్రామ ప్రజలందరూ పాల్గొనడం జరిగింది.

# పంద్రాగస్టు వేడుకలో భాగంగా రాజీవనగర్ కాలనీలో జాతీయ జెండానీ ఆవిష్కరించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పంద్రాగస్టు పురస్కరించుకొని నెక్కొండ పట్టణం లోని రాజీవనగర్ కాలనీ లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్, నెక్కొండ పిఎ సిఎస్ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్ సెల్ మండల అధ్యక్షులు పోలిశెట్టి బాను సోసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి మాజీ సోసైటీ అధ్యక్షులు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయకులు గరికపాటి కృష్ణ రావు రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోతం రెడ్డి చల్లా పాపి రెడ్డి ఇండ్ల రవీందర్ మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ వార్డ్ సభ్యులు మౌటం మౌనిక -కృష్ణశీరాజు మెరుగు విజయ్ మహ్మద్ అమీర్ రావుల మధుకర్ రెడ్డి ముద్రబోయిన శ్రీకాంత్ చల్లా విష్ణు కక్కెర్ల విజయ రామరావు శిరీష -రాము కందిక ఉమా యాట శ్రావణి చొప్పరి జ్యోతి వనం యాకంతం రావుల కొండల్ రెడ్డి తాళ్లపెల్లి భాస్కర్ బానోత్ శ్రీకాంత్ మూసినా సారయ్య పొట్లపెల్లి విరస్వామి గట్ల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థుల వేషధారణ







**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 15:** 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా రామన్నపేట వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల వేషధారణలో భాగంగా కోమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మోటే హన్సి భారత్ మాత వేషధారణ మోటే సహస్ర ఝాన్సీ రుద్రమదేవి వేషధారణ తో రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎండి అక్రమ్ కుమారుడు భగత్ సింగ్ వేషధారణలో స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న నెక్కొండ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నాయిని అనూష -అశోక్ పటేల్



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 15:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో 80వ,స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా బీజేపీ కార్యాలయం లో మండల అధ్యక్షుడు నాయిని అనుష అశోక్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ బీజేపీ నాయకులు నర్సంపేట అడ్వకేట్ అంబాల సుధీర్ గౌడ్,కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్, అంబాల రాంగోపాల్ గౌడ్, సంపత్ మండల బిజెపి శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక గ్రామంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 15:**రామన్నపేట మండలందుబ్బాక గ్రామం లో 80 వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ ఆఫీస్ లో గుండాల రాంబాబు జెండా ఎగురా వేశారు. మదర్ డెయిరీ దగ్గర పాల సంఘం ఛైర్మెన్ నీల చెన్న కేశవులు జెండా ఎగరావేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ బైరోజు పురుషోత్తం . కన్నె బోయిన వెంకన్న నక్క శంకరయ్య నీల శంకరయ్య గోపాగోని అంజయ్య క్యాస వీరస్వామి వెంకటరశ్వరావు బక్కులు శంకర్ సతయ్య ఆకుల పురుషోత్తం వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే శంకర్ సందడి

**'మేరా భారత్ మహాన్' నినాదాలతో శంకర్ ర్యాలీ**

**దేశభక్తి చాటిన ఎమ్మెల్యే.. చిన్నారులకు బహుమతులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు15:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో ఉత్సాహం ప్రదర్శించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలో నిర్వహించిన బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. మువ్వన్నెల జెండా చేతబట్టి 'మేరా భారత్ మహాన్' అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో దేశభక్తి భావాన్ని నింపారు. ర్యాలీ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు.దేశభక్తుల వేషధారణలో కనిపించిన చిన్నారులను ప్రత్యేకంగా



అభినందించిన శంకర్.. వారికి చాక్లెట్లు, బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. మార్గమధ్యంలో స్కూల్ బస్సులు కనిపించగానే వాటిని ఆపి విద్యార్థులను పలకరించి వారితో కొద్దిసేపు మాట్లాడారు. ఎమ్మెల్యేను చూసి చిన్నారులు, స్థానికులు ఉత్సాహంగా స్పందించారు. దీంతో ర్యాలీ సందడిగా సాగింది.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని శంకర్ పేర్కొన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయుల సేవలను నేటి తరం గుర్తు చేసుకోవాలని అన్నారు. దేశభక్తిని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా ప్రజాసేవ, దేశాభివృద్ధి ద్వారా చాటాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ప్రజల్లో కలిసిమెలిసి తిరుగుతూ చూపిన ఉత్సాహం కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపింది. చిన్నారులను ప్రోత్సహించిన తీరు, ప్రజలను పలకరిస్తూ ర్యాలీలో పాల్గొన్న విధానం పలువురిని ఆకట్టుకుంది. స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్న తీరు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# రేషన్ కార్డులు రాజకీయ ప్రచారానికి వేదికలు కావొద్దు

**ప్రజాధనంతో రాజకీయ ప్రచారం తగదు: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు15:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్మార్ట్ రేషన్ కార్డులపై ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల పేరుతో ప్రజలకు ప్రయోజనం కల్పించడం కంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫొటోలను కార్డులపై ముద్రించుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు పేద ప్రజల హక్కు అని, దానిని రాజకీయ ప్రచార సాధనంగా మార్చడం




సరికాదన్నారు.ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా సమకూరే ప్రభుత్వ నిధులను అధికార పార్టీ సొంత ప్రచారం కోసం వినియోగించడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనని నవీన్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన గుర్తింపు పత్రాలపై రాజకీయ నాయకుల చిత్రాలను ముద్రించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ప్రచార మోజు ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో ఆధార్, పాన్ కార్డులపైనా ప్రభుత్వ పెద్దల ఫొటోలు వేయించే పరిస్థితి వస్తుందని ఎద్దేవా చేశారు.రేషన్ కార్డు పై ఎలాంటి రాజకీయ నాయకుడి ఫొటో ఉండకూడదని, కేవలం రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ముద్ర మాత్రమే ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కోసం రూపొందించే పత్రాలను రాజకీయ ప్రచారానికి ఉపయోగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, లీగల్ సెల్ ప్రతినిధులు కళ్యాణ్ రావు, సదానంద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలి

**ప్రజా సంక్షేమ పథకాలనుం**

**ప్రతి ఇంటికీ చేరవేయాలి**

**కార్యకర్తలే పార్టీకి బలమైన సైన్యం**

**గ్రూపులకు తావులేకుండా**

**ఐక్యంగా ముందుకు సాగాలి**

**రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను**

**భారీ మెజార్టీతో గెలిపించాలి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 15:** నెల్లికుదురు: కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా క్షేత్రస్థాయిలో పనిచేస్తూ పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ పిలుపునిచ్చారు. నెల్లికుదురు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి ఆమె



ప్రారంభించారు. నూతన మండల అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయ ప్రారంభోత్సవం జరిగింది.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఉమా మురళి నాయక్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, సామాజిక మాధ్యమాల ద్వారా వాటిని ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని అన్నారు.నూతన మండల అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి మాట్లాడుతూ తాను ఏనాడూ పదవులను ఆశించి పనిచేయలేదని, పదవి ఉన్నా లేకున్నా కార్యకర్తగా పార్టీ కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఎలాంటి గ్రూపులకు తావులేకుండా నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిపై నడవాలని కోరారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే కాంగ్రెస్ పార్టీకి ఎదురుండదని అన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్, సమ్మి గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ హెచ్. వెంకటేశ్వర్లు, నాయకులు సత్యపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, ఆకుతోట సతీష్, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెక్కొండ పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక

**- పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శిగా మెట్టుపల్లి ఐలయ్య.**

**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పి ఆర్ టి యు టి ఎస్**

**నెక్కొండ మండల శాఖ ఎన్నిక**




**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 15:** పిఆర్‌టియుటిఎస్ నెక్కొండ మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మాలోత్ ప్రతాప్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా మెట్టుపల్లి ఐలయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా వీరన్న, వసంత్ కుమార్ మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా





ఏ శ్రీదేవి,జి శ్రీదేవి ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, సంతోష్ మహిళా ఉపాధ్యక్షులుగా మాధవి, అరుణ కార్యదర్శులుగా రాజేందర్, గురు ప్రసాద్ మహిళా కార్యదర్శిలుగా హరిత , మాలతి లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా భూక్య రాములు, వ్యవహరించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాలోత్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అదేవిధంగా పిఆర్టియు బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్ మరియు హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుపతిరెడ్డి, ఫలిత శ్రీహరి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి రాపోలు యాకయ్య రవీంద్రనాథ్ మరియు యాకూబ్ రెడ్డి మండల మాజీ ప్రధాన కార్యదర్శి అంకం ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



# క్రాంతినగర్‌లో టీ స్టాల్ ప్రారంభించిన కొలన్ రాజశేఖర్ రెడ్డి

**స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలి: కొలన్ రాజశేఖర్ రెడ్డి**

**చిన్న వ్యాపారాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 15:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి డివిజన్ క్రాంతినగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ స్టాల్‌ను నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.చిన్న వ్యాపారాలు కేవలం ఒక కుటుంబానికి ఉపాధి కల్పించడమే కాకుండా స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలను పెంచి అనేక మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని కొలన్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి యువకుడికి సమాజం ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్వయం ఉపాధి రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరిగి, వారు తమ కాళ్లపై తాము నిలబడే అవకాశం కలుగుతుందని అన్నారు.నూతనంగా ప్రారంభించిన టీ స్టాల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన కొలన్ రాజశేఖర్ రెడ్డి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.